వేసవిలో చిన్నారులకు నృత్యశిక్షణ



ప్రజాశక్తి - రేణిగుంట

రేణిగుంట పట్టణంలోని గ్రంథాలయం వద్ద నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిక్షణా శిబిరంలో గురువారం నుండి నత్య శిక్షణ ప్రారంభించారు నత్య (డ్యాన్స్) ఈ సందర్భంగా అకాడమీ మాష్టారు శివ విద్యార్థులకు శిక్షణ కార్యక్రమం చేపట్టారు . విద్యార్థినీ విద్యార్థులకు మే నెలలో పద్యాలు, పాటలు, డ్రాయింగ్, పేపరుతో వివిద సజనాత్మక వస్తువులు తయారు చేయడం, విజ్ఞాన విషయాల అవగాహన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా విద్యావికాస వేదిక కన్వీనర్ ఓ వెంకట రమణ మాట్లాడుతూ 'పిల్లల్లో మరింత ఉత్సాహాన్ని పెంచే విధంగా శుక్రవారం నుంచి నుంచి క్విజ్ పోటీలు ,ఉపన్యాస, నటన శిక్షణ కూడా జరుగు తుంది" అని తెలిపారు. ఈ సందర్భంగా లైబ్రేరియన్ శ్రీముఖి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.

అధికార పార్టీ చెప్పిన చోటే...
'పక్కా' మాస్టర్ 'ప్లాన్'

30-40శాతం భూ విలువ పెంపు
రెండు నెలల ముందే పెంచిన వైనం
పేద, మధ్యతరగతిపై పెనుభారం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

స్పెషల్ రివిజన్ పేరిట ఆగస్టులో పెంచాల్సిన భూముల విలువను రాష్ట్ర ప్రభుత్వం ముందే పెంచేసింది. జూన్ ఒకటో తేదీ నుంచే 30-40శాతం భూముల విలువ పెంచడంతో పేద, మధ్యతరగతి ప్రజానీకంపై పెనుభారం కానుంది. తిరుపతి ఆధ్యాత్మిక ప్రాంతం కావడంతో చిన్న స్థలం కొనుగోలు చేయాలన్నా లక్షలు వెచ్చించాల్సి వస్తోంది. వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత భూముల రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెంచి ఖజానా నింపుకోవడం పరిపాటిగా మారింది. ఎప్పుడుబడితే అప్పుడు, ఎక్కడబడితే అక్కడ భూముల విలువలు పెంచడమే గాకుండా, వైసిపి కార్యకర్తలు, నాయకుల భూములు ఉన్న చోట భూముల ధరలు పెంచేస్తున్నారన్న ఆరోపణలూ ఉన్నాయి. మాస్టర్‌ప్లాన్ రోడ్లన్నీ పక్కా ప్లాన్‌తో జరిగినట్లుగా అనిపిస్తోంది. గతంలో మాస్టర్‌ప్లాన్ రోడ్లు వేసే ప్రాంతాల్లో డికెటి భూములు 25 అంకణాలు రెండు మూడు లక్షలకే వచ్చేది. ప్రస్తుతం అదే భూమి 8-10 లక్షలు పలుకుతుండటం గమనార్హం. ఇక పట్టా భూమి అయితే 40-50 లక్షల పైమాటే.

రాష్ట్ర ప్రభుత్వం 2020లో 30శాతం, 2022లో 40 శాతం భూముల ధరలను పెంచింది. ప్రస్తుతం ఈ ఏడాది జూన్ ఒకటి నుంచి 30-34శాతం పెంచేసింది. తిరుపతి కార్పొరేషన్‌లో మాస్టర్‌ప్లాన్‌రోడ్లు వేసిన ప్రాంతాల్లో భూముల ధరలకు రెక్కలొచ్చాయి. తిరుపతిలోని కొన్ని డివిజన్లలో 25-30శాతం, మరికొన్ని డివిజన్లలో 35-40 శాతం పెంచినట్లు సమాచారం. మాస్టర్‌ప్లాన్ రోడ్డు ఉన్న చింతలచేను మెయిన్, వసుంధరనగర్, రేణిగుంట రోడ్డు, పోస్టల్‌కాలనీ, గరుడాద్రినగర్, తిరుచానూరు రోడ్డు, కెనడీ నగర్, కైకాలచెరువు, పాత తిరుచానూరు రోడ్డు, జయనగర్, ప్రగతినగర్, కొరమేనుగుంట, కొర్లగుంట మారుతీనగర్, సుభాష్‌నగర్, తిరుమల బైపాస్‌రోడ్డు, ఎర్రమిట్ట, శివజ్యోతినగర్, అన్నమయ్యనగర్; రాఘవేంద్రనగర్, సాయినగర్, విజయపురం, క్రాంతినగర్, రాజీవ్‌గాంధీ కాలనీ, న్యూ బాలాజీ కాలనీ ప్రాంతాలలో పెంచేశారు. మాస్టర్‌ప్లాన్ రోడ్డు ఉన్న కమర్షియల్ ప్రాంతాల్లో ఇప్పటివరకు చదరపు గజం 18వేల నుంచి 30వేలు ఉంటే, దాన్ని 20-40వేలకు పెరిగింది. శివజ్యోతినగర్‌లోని కమర్షియల్ ప్రాంతాల్లోచదరపు గజం 60-80వేలు ఉంటే, రెసిడెన్షియల్ స్థిరాస్థులు ఉన్నచోట 35-42వేలకు పెంచారు. తూకివాకంలో రిజిస్ట్రేషన్ విలువ చదరపు గజానికి 15వేలు ఉంటే దాన్ని 25వేలకు పెంచారు. గాజులమండ్యంలో 15వేలు ఉంటే 16వేలు చేశారు. మాస్టర్‌ప్లాన్ రోడ్డు ఉన్న వెంకట్‌రెడ్డి కాలనీ, కొంకచెన్నాయగుంట, రవీంద్రనగర్, రేణిగుంట రోడ్డు, అక్కారంపల్లి మెయిన్‌రోడ్డులో బీడీ వర్కర్స్ కాలనీ, గుంటరాజు, గాంధీకాలనీ, కాటన్‌మిల్లు ప్రాంతం, శ్రీనివాస నగర్, రవీంద్రనాథ్ ప్రాంతాల్లోనూ భూమి విలువలు పెంచేశారు. అధికార పార్టీ చెప్పిన చోటే భూముల ధరలు పెరిగాయని, ఈ నేపథ్యంలోనే 12 మాస్టర్‌ప్లాన్ రహదారులను ముందస్తుగా సిద్ధం చేశారని తెలుస్తోంది. మాస్టర్‌ప్లాన్ రోడ్డు ఉన్నచోట డికెటి పట్టా 24 అంకణాలు భూమి కొనుగోలు చేయాలంటే 8-10 లక్షల ధర పలుకుతోంది. పట్టా స్థలమైతే 24 అంకణాలు 40-50 లక్షలు వెచ్చించాల్సిందే. ఇక రిజిస్ట్రేషన్ ఛార్జీలు దాదాపు నాలుగైదు లక్షలు భారం తప్పదు. భూమి కొనడానికే పెద్దమొత్తంలో డబ్బు వెచ్చించాల్సి ఉండగా, భూములు కొని, ఇల్లు కట్టడమనేది సామాన్య, మధ్యతరగతి ప్రజానీకానికి 'కలలో'మాటే. ఈ భూముల పెంపు అధికార పార్టీ ముందస్తుగా కొనుగోలు చేసిన భూములు అమ్ముకోడానికి ఉపయోగపడుతుంది తప్ప, మరొకటి కాదన్న చర్చ నడుస్తోంది.



'వైఎస్ఆర్ రైతు భరోసా' రూ.133.48 కోట్లు జమ

ప్రజాశక్తి - తడ

మండలంలోని ఎంపిడిఓ కార్యాలయ సమీపంలోని ఓ ప్రైవేట్ హోటల్లో సూళ్లూరుపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు సభ్యులు కిలివేటి సంజీవయ్య అధ్యక్షతన 'వైఎస్ఆర్ రైతు భరోసా' సభ జరిగింది. కలెక్టర్ వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాలు రైతులకు అద్భుత వరంలా ఉన్నాయన్నారు. ఆర్‌బికె కేంద్రాలలో అందించే విత్తనాలు నాణ్యతతో ఉంటాయన్నారు. అగ్రిల్యాబ్‌లను వినియోగించయుకోవాలని కోరారు. వ్యవసాయ పరమైన అనుమానాలు ఉంటే టెలీ కాన్ఫరెన్స్ ద్వార నిపుణులతో మాట్లాడి నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి విడత వైఎస్ఆర్ రైతు భరోసా, పిఎం కిసాన్ ఆర్థిక సాయం రూ.133.48 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. తిరుపతి జిల్లాలోని 1,76,921 మంది రైతులకు రూ.7500 చొప్పున సుమారు రూ.133.48 కోట్ల లబ్ధి చేకూరనుందని తెలిపారు. అలాగే జిల్లాలో మార్చి 23 నుండి మే23 వరకు పడిన అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు పంట నష్ట పరిహారం 416 మందికి 32.93 లక్షలు జమ అయ్యిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యవేడు యం ఎల్ ఏ కోనేటీ ఆదిమూలం, జిల్లా వ్యవసాయ శాఖ జేడి యస్ ప్రసాద్ , సూళ్ళూరుపేట ఆర్డీఓ చంద్రముని, యన్ డి సీ సి బ్యాంక్ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, చెంగాళమ్మ ఆలయం ఛైర్మన్ దువ్వూరు బాల చంద్రారెడ్డి, తడ జెడ్ పి టీసి ఇందుమతి కార్తీక్, తడ మండల యం పీ పి కోళవి రఘు రెడ్డి పాల్గొన్నారు.

పౌష్టికాహారం, జీవనోపాధి అందిస్తూనే...

పర్యావరణ దుష్ప్రభావాన్ని తగ్గిస్తాం

'శ్రీజ' పాల ఉత్పత్తిదారుల ప్రతిజ్ఞ

రువాండా దేశంలో శ్రీజ సీఈ జయతీర్థచారి

ప్రజాశక్తి - తిరుపతి (మంగళం)/ క్యాంపస్

ప్రపంచ పాల దినోత్సవాన్ని పురస్కరించుకుని అంతర్జాతీయ డెయిరీ ఫెడరేషన్ -2023 సంవత్సరానికి ఇచ్చిన థీమ్ 'పౌష్టికాహారం, జీవనోపాధిని అందిస్తూనే పాడి పరిశ్రమ పర్యావరణంపై దుష్ప్రభావాన్ని తగ్గిస్తాం' అని శ్రీజ డెయిరీ పాల ఉత్పత్తిదారులు ప్రతినబూనారు. ప్రపంచంలోనే లక్ష మంది మహిళా సభ్యులు కలిగిన శ్రీజ మహిళా మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ కార్పొరేట్ ఆఫీసులో గురువారం ప్రపంచ పాల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీజ సంస్థ ఎంపిక చేసిన గ్రామాలలోనూ శ్రీజ సంస్థ సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారని ఆ సంస్థ స్పెషలిస్ట్ తిమ్మప్ప తెలిపారు. మొత్తం ప్రపంచ పాలఉత్పత్తిలో మన వాటాను పెంచడం ద్వారా భారతదేశాన్ని 'ప్రపంచానికే పాడి పరిశ్రమ' గా మారుస్తామని, మన దేశంలోని మారుమూల గ్రామాల నుండి పాలను సేకరిస్తూ, వినియోగదారులకు నాణ్యమైన పాలు, పాల ఉత్పత్తులను అందిస్తామని, పాల బిల్లులను సంబంధిత బ్యాంకు ఖాతాలలో చెల్లింపులు చేయడం వంటి న్యాయమైన, పారదర్శక ప్రక్రియ ద్వారా మన రైతు సభ్యులకు పోటీ ధరను అందిస్తామని, పశుజాతి అభివద్ధి కార్యక్రమాలు, మెరుగైన పశుఆరోగ్య నిర్వహణ పద్ధతుల ద్వారా పాల ఉత్పాదకతను పెంచుతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు వివిధ రకాల పోటీలను నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు.

ప్రపంచ పాల దినోత్సవం పురస్కరించుకుని గురువారం తిరుపతిలోని ఇండియన్ డెయిరీ అసోసియేషన్ ఎపీ చాప్టర్, శ్రీ వెంకటేశ్వర పశు వైద్య విశ్వ విద్యాలయ పరిధిలోని డెయిరీ టెక్నాలజీ కళాశాలల్లో ఘనంగా నిర్వహించారు. పాల ఉత్పత్తులలో సాధారణ, దిగువ మధ్య తరగతి కుటుంబాల జీవనోపాధిని మెరుగుపరచుకోవచ్చని శ్రీజ పాల ఉత్పత్తి కేంద్రం ఎమ్‌డి సురేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా తిరుచానూరులోని నవజీవన్

చిన్నారులకు పాలు అందిస్తూ...

అంధుల పాఠశాల, పాస్ మనో వికాస కేంద్రం, రేణిగుంటలోని అభయక్షేత్రంతో పాటు పలు అనాధాశ్రమాల్లో ఉన్న అనాధ, మానసిక వికలాంగులకు పాలు, పాల పదార్థాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా 'మహిళా సాధికారతలో పాడిపరిశ్రమ పాత్ర - శ్రీజ ప్రయాణం' అనే అంశంపై డిజిఎం, హెడ్ ప్రొక్యూర్‌మెంట్ సురేష్, తిమ్మప్ప మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ డెయిరీ అసోసియేషన్ ఏ పీ చాప్టర్ ఛైర్మెన్ డాక్టర్ ఎస్. రవి కుమార్, సెక్రటరీ-కమ్-ట్రెజరర్ డాక్టర్ కె నాగేశ్వర రావు, సభ్యురాలు గురుప్రియ, డెయిరీ టెక్నాలజీ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ వై. రవీంద్రారెడ్డి, విద్యార్థి కార్యకలాపాల ఇన్‌ఛార్జ్ అధికారి డాక్టర్ రాజశేఖర్ పాల్గొన్నారు.

రేపటినుంచి గ్రూప్-1 పరీక్షలు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

జిల్లాలో 3నుండి 10 తేదీ వరకు (4 వ తేదీ మినహా) ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించబోయే గ్రూప్ -1 పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా రెవిన్యూ అధికారి కోదండరామిరెడ్డి తెలిపారు. ఈ మేరకు గురువారం సంబంధిత అధికారులతో స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో సమీక్షించారు. డిఆర్ఓ మాట్లాడుతూ ఈ గ్రూప్ 1 పరీక్షలు జూన్ 3 తేదీ నుండి 10 వ తేదీ వరకూ ఎస్వీయూ కాలేజీ ఆఫ్ ఆర్ట్స్ (ప్రకాశం భవన్) లో జరగనున్నట్లు తెలిపారు. ఈ పరీక్షలకు జిల్లాలో మొత్తం 577 మంది హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ పరీక్షలు ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరుగుతుందని, అభ్యర్థులను ఉదయం 8 గంటల 30 నిమషాల నుండి 9.30 నిమషాల వరకు అనుమతిస్తారని తెలిపారు. గ్రేస్ పీరియడ్ 15 నిమషాల తరువాత అనగా 9.45 సమయం తరువాత ఎవరిని అనుమతించబోమని, ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, కాలిక్యులేటర్లు, మొబైల్ ఫోన్లు అనుమతించడం జరగదన్నారు. ఈ సందర్భంగా పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు వివరించారు. అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా ఆర్.టి.సి బస్సులను ఏర్పాటు చేయాలని, విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పోలీసు శాఖ గట్టి బందో బస్తును ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీవో కనక నరసారెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసులు, ఏ.పి.పి.ఎస్.సి సహాయ కార్యదర్శి సి.హెచ్.సాయి ప్రకాష్ , సెక్షన్ ఆఫీసర్స్ ఎస్.ప్రతాప్ కుమార్, డి. షణ్ముఖరావు పాల్గొన్నారు.

అడుసుపాళ్యంలో ఉద్రిక్తత

రేణిగుంట : మండలంలోని అడుసుపాళ్యంలో గురువారం రెవెన్యూ అధికారులకు, రైతులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుని ఉద్రిక్తత చోటు చేసుకుంది. అడుసుపాళ్యం రైతుల ఆధీనంలో ఉన్న ప్రభుత్వ భూములను రెవెన్యూ అధికారులు గురువారం స్వాధీనం చేసుకుని చదును చేస్తున్న క్రమంలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. జగనన్న కాలనీ నిర్మాణం కోసం 25 ఎకరాల భూమిలో జేసీబీ సాయంతో చదును చేస్తున్న క్రమంలో జేసీబీలను రైతులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో రెవెన్యూ అధికారులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో నిరసన తెలుపుతున్న రైతులను అరెస్టు చేసి గాజులమండ్యం పోలీసు స్టేషన్‌కు తరలించారు.

'పాటిమిట్ట' గిరిజనుల దారి సమస్య పరిష్కారం

ప్రజాశక్తి - సూళ్లూరుపేట

మండలంలోని పాటిమిట్ట గిరిజనులకు సంబంధించి తమ పొలాల్లోకి వెళ్లేందుకు ఏళ్ల తరబడి దారి లేకపోగా ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు. బుధవారం తహశీల్దార్ రవికుమార్‌కు తమ పొలాల్లోకి వెళ్లేందుకు దారిచూపాలని విజ్ఞప్తి చేశారు. తహశీల్దార్ స్పందించి సర్వేయర్ బాలాజీ, విఆర్ఓ చంద్రశేఖర్, ఆర్ఐ ప్రవీణ్‌రాయల్ పాటిమిట్ట గ్రామానికి గురువారం వెళ్లి కొలతలు వేసి వారికి అప్పగించారు. ఉపాధి హామీ పథకం నిధులతో రోడ్డును ఏర్పాటు చేసుకోవాలని గిరిజనులకు సూచించారు. దారి ఏర్పాటు చేసిన తహశీల్దార్‌కు గిరిజనులు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్జీవో రూరల్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ సంస్థ సెక్రటరీ సామాబత్తయ్య, పూనమల్లి మునయ్య, దాము, వెంకటరమణమ్మ దారి ఏర్పాటు చేసిన వారిలో ఉన్నారు.

కృష్ణమనాయుడు కుంట పనులు పరిశీలన

తిరుపతి టౌన్ : చెన్నారెడ్డికాలనీలో ఉన్న పురాతన కృష్ణమనాయుడు కుంట పనులను వేగవంతం చేయాలని కమిషనర్ హరిత ఆదేశించారు. గురువారం పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పురాతనకుంట పూర్తిస్థాయిలో పాడైపోయి శిథిలావస్థకు చేరుకుందన్నారు. ప్రజల విజ్ఞప్తి మేరకు పాత కట్టడాలను సంరక్షించుకోవాలనే దృక్పథంతో ఈ కుంటను అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు చెప్పారు. రెండో దశ పనులు పూర్తిచేసి, కుంట లోపలి వైపు వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలన్నారు. పచ్చదనం, లైటింగ్, రెయిలింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కార్పొరేషన్ సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, మునిసిపల్ ఇంజనీర్ వెంకట్రామిరెడ్డి, డిఈ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ హరికష్ణ పాల్గొన్నారు.

నేలకూలిన 300ఏళ్ల నాటి రావిచెట్టు

డాక్టర్ మృతి - నలుగురికి తీవ్ర గాయాలు
బ్రహ్మోత్సవాల వేళ గోవిందరాజస్వామి ఆలయంలో..
మృతుని కుటుంబానికి రూ.5 లక్షలు ఎక్స్‌గ్రేషియో
క్షతగాత్రులకు మెరుగైన వైద్యసేవలు : టిటిడి ఛైర్మన్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

తిరుపతి గోవిందరాజస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల వేళ గురువారం సాయంత్రం గాలివాన బీభత్సానికి 150 ఏళ్ల నాటి రావిచెట్టు కూలి భక్తుడు కడప జిల్లాకు చెందిన డాక్టర్ గుర్రప్ప మృతి చెందాడు. నలుగురికి తీవ్ర గాయాలైన సంఘటన చోటు చేసుకుంది. గోవిందరాజ స్వామి బ్రహ్మోత్సవాలు జరుగుతున్న ఈ సమయంలో ఈ ఘటన చోటు చేసుకోవడంతో ఆలయంలో భక్తులు ఒకింత భయభ్రాంతులకు గురయ్యారు. ఉన్నట్టుండి విపరీతమైన గాలి వీయడంతో ఆలయ ప్రాంగణంలోని 150 ఏళ్ల రావిచెట్టు రెండు భాగాలుగా చీలి నేలకొరిగింది. బ్రహ్మోత్సవాల సమయం కావడంతో గోవిందరాజస్వామి ఆలయానికి భక్తులు తాకిడి పెరిగింది. మృతి చెందిన భక్తుడు గుర్రప్ప వైద్యుడని అధికారులు ధ్రువీకరించారు. రావిచెట్టు కూలిన సంఘటన సమాచారంతో గోవిందరాజస్వామి ఆలయానికి చేరుకున్న టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి యుద్ధ

ప్రతిపాదికన చెట్టును తొలగించేలా అధికారులకు ఆదేశం ఇచ్చారు. ఈ సందర్భంగా ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ చెట్టు కూలి భక్తుడు చనిపోవడం చాలా బాధాకరమని, గుర్రప్ప కుటుంబానికి జరిగిన బాధను ఎవరు తీర్చలేనిదన్నారు. మృతుడు గుర్రప్ప కుటుంబానికి 5 లక్షల ఎక్స్ గ్రేషియా అందిస్తామన్నారు. ఈ ఘటనలో మరో నలుగురు భక్తులు తీవ్ర గాయాల పాలయ్యారని వారికి మెరుగైన చికిత్స అందించాలని ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి ఆదేశించారు. తిరుపతికి చెందిన క్షతగాత్రులు చంద్రశేఖర్, బేబి, నీహారికల ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. బ్రహ్మోత్సవాలు జరుగుతున్న సమయంలో ఈ ఘటన చోటు చేసుకోవడంతో కొందరు దీనిని అపశతిగా పేర్కొంటున్నారు.

చంద్రగిరిలో... భారీ వృక్షం నేలకూలింది. రెండు వాహనాలు ధ్వంసమై, పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. ఘటన జరిగిన అర్ధగంటలో సంఘటనా స్థలానికి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి చేరుకుని బాధితులకు రూ.30వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేశారు. చిన్న ఆటో, లగేజి ఆటోతో పాటు, ఐస్‌క్రీం వాహనం ధ్వంసమయ్యింది.

దైవదర్శనానికి వచ్చి వెళుతూ...

రెప్పపాటు ...'మృత్యు'కాటు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

శ్రీవారి దర్శనం చేసుకోవడం ఎంతటి ఆనందమో... ముందస్తు ప్లాన్ లేకపోతే అంతే విషాదం.. ఏర్పేడు మండలం మేర్లపాక వద్ద జరిగిన ఘటన ఈ అనుభవాన్నే తెలియజేస్తుంది. తెలంగాణా రాష్ట్రం మహబూబాబాద్ జిల్లా సుదూర ప్రాంతం నుంచి ఒకే కుటుంబం రెండు కార్లల్లో ప్రయాణిస్తూ తిరుమలకు వచ్చారు. అదే కారుల్లో తిరుగు ప్రయాణం అయ్యారు. అయితే సుదీర్ఘంగా కారు నడపడం వల్ల రెప్పపాటు కునుకు తీశాడు. అంతే బస్సును ఢీకొంది. ఈ ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే మృతిచెందగా, మరో ముగ్గురు తీవ్ర గాయాలతో తిరుపతి

మేర్లపాక ఘటనలో ముగ్గురు మృతి

రుయాలో చికిత్స పొందుతున్నారు. డ్రైవింగ్ చేస్తున్న చిన్న కొడుకు కునుకే ఈ ఘటనకు కారణమని తెలుస్తోంది.

నిద్ర మత్తు..ముగ్గురి నిండు ప్రాణాలను బలిగొంది..కారును వేగంగా నడపడమే కాకుండా నిద్రమత్తులోకి జారుకోవడంతో ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సును ఢీ కొట్టడం జరిగింది. ఈ ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. మతులు, క్షత గాత్రులంతా ఒకే కుటుంబానికి చెందినవారు కావడం బాధాకరం. ఏర్పేడు పోలీసుల కథనం మేరకు...తెలంగాణా రాష్ట్రం మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లికి చెందిన అశోక్ కుటుంబం బుధవారం వెంకన్న దర్శనార్థం కారులో తిరుమలకు వచ్చింది. దర్శనం పూర్తికాగానే గురువారం తెల్లవారుజామున అదే కారులో స్వస్థలానికి తిరుగు ప్రయాణమైంది. ఈ క్రమంలో తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం మెర్లపాక వద్ద డ్రైవర్ కునుకు తీయడంతో కారు ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సును వేగంగా ఢీ కొట్టింది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న అశోక్(42), వెంకటమ్మ(65), శాన్వితాక్షరీ(06) అక్కడికక్కడే మతి చెందారు. ఈ కారును డ్రైవ్ చేస్తున్న రాంబాబు (40), దినేష్ (42), బాన్వితాక్షరీ (10)లు గాయపడ్డారు. వారిని 108 సాయంతో మెరుగైన చికిత్స నిమిత్తం తిరుపతి రుయాకు తరలించారు. ఏర్పేడు పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు. మృతురాలు వెంకటమ్మకు ముగ్గురు కొడుకులు. శాన్వితాక్షరీ, బాన్వితాక్షరీలు దినేష్ పిల్లలు. కోడళ్లు, బావమరుదులు వేరే కారులో ఉన్నారు. తిరుగు ప్రయాణంలో శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకుని వెళ్లాల్సి ఉంది.

బాధిత కుటుంబాలను ఆదుకోవాలి

రూ.50 లక్షలివ్వాలి: వామపక్షాలు

మృతుల కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగమివ్వాలి / రూ.5 లక్షల చొప్పన ప్రకటించిన కలెక్టర్

ప్రజాశక్తి - వరదయ్యపాళెం

వరదయ్యపాలెం మండలం కువ్వాకొల్లి పంచాయతీ ఎలకట్టవ గ్రామంలో భారీ సంఖ్యలో బాణసంచా పేలి ముగ్గురు మృతిచెందిన విషయం విదితమే. బాధిత కుటుంబాలను సిపిఎం, సిపిఐ నాయకులు గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా సిపిఎం, సిపిఐ జిల్లా నాయకులు దాసరి జనార్ధన్, చిన్నిరాజ్ మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఈ ఘటన జరిగిందన్నారు. బాధిత కుటుంబాలకు 50 లక్షల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలన్నారు. క్షతగాత్రులకు పది లక్షల చొప్పున ఇవ్వాలన్నారు. మృతుల కుటుంబాల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలన్నారు. ఐదు ఎకరాల భూమి కేటాయించాలన్నారు. టపాసుల విక్రయ కేంద్రానికి అనుమతులు తీసుకుని, టపాసులు తయారు చేస్తున్న వీరరాఘవయ్యపై మండలంలోని రెవెన్యూ, పోలీసు అధికారులకు అంత ప్రేమ ఏమిటని ప్రశ్నించారు. ప్రాణాలు పోతే గాని స్పందించరా? అని మండిపడ్డారు. సంబంధిత అధికారులను సస్పెండ్ చేసి, బాధిత కుటుంబాలను ఆదుకోవాలన్నారు. ఆర్థిక ఇబ్బందుల వల్లే ప్రమాదకరమైన పనుల్లో చేరారని, ఉన్నతాధికారులు స్పందించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఎక్కడ చూసినా టపాసుల నిల్వలే

కువ్వాకొల్లి పంచాయతీ ఎలకట్టవ గ్రామంలో జరిగిన బాణాసంచా పేలుడు ఘటనలో డిఎస్పి శ్రీనివాసరావు వారి సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలను క్లూస్ టీం

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న సిపిఎం, సిపిఐ నేతలు జనార్ధన్, చిన్నిరాజ్

ద్వారా అన్వేషించారు. ఈ సందర్భంగా వీర రాఘవయ్య ఇంటిని తనిఖీ చేయగా కుప్పలు తెప్పలుగా బాణాసంచా నిల్వలను పోలీసులు గుర్తించారు. వాటిని స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు డిఎస్పి తెలిపారు. ప్రమాదకరమైన పేలుడు పదార్థాలను ఇలా ఇళ్ళ మధ్యలో నిల్వ ఉంచుకోవడం ఏంటని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

బాధితులను ఆదుకుంటాం : కలెక్టర్

కువ్వాకుల్లిలో టపాసులు గౌడౌన్ వద్ద పేలుడు అగ్నిప్రమాదంలో సాధు నాగేంద్ర, శంకరయ్య, గూడూరుకు చెందిన ఏడుకొండలు దుర్మరణం కావడం దురదష్టకరమని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, కలెక్టర్ వెంకటరమణారెడ్డి గురువారం సంతాపం వ్యక్తం చేశారు.ఒక్కో కుటుంబానికి ఐదు లక్షల నగదు చెక్కును పంపిణీ చేశారు. బాధితులకు అన్ని విధాలా అండగా ఉంటామని చెప్పారు.

టీడీపీ మేనిఫెస్టోతో వైసీపీలో భయం

ప్రజాశక్తి-గూడూరు: టీడీపీ మేనిఫెస్టోతో వైసీపీలో భయం పుట్టుకొస్తోందని..గూడూరు మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ అన్నారు. గురువారం గూడూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎప్పుడో ప్రజల కోసం తెలుగుదేశం పార్టీ నాయకులు చేసిన పోరాటాలపై గూడూరు పట్టణ పరిధిలోని టిడిపి నాయకులకు పట్టణ పోలీసులు 41 నోటీసులు జారీ చేయడం జరిగిందని.. చట్ట ప్రకారం పోరాటం చేస్తామని తెలిపారు. తెలుగుదేశం పార్టీ విడుదల చేసిన మినీ మేనిఫెస్టో ప్రజా మేనిఫెస్టో అని అభివర్ణించారు. ప్రకటించిన మినీ మేనిఫెస్టో పక్కాగా అమలు చేస్తామని.. రాష్ట్ర ప్రజలు తెలుగుదేశం పార్టీ విజయానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కిరణ్ కుమార్, పులిమి శ్రీనివాసులు, వెంకటేశ్వరరాజు, రవీందర్ రెడ్డి, చెంచురామయ్య, హిజ్రాయిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి పది సప్లిమెంటరీ పరీక్షలు

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నుంచి సోమవారం వరకు పదో తరగతి సప్లమెంటరీ పరీక్షలు జరుగుతాయని ప్రధానోపాధ్యాయురాలు విజయ్‌కుమారి తెలిపారు. ఇందుకు ఏర్పాట్లు చేపడుతున్నారు. వరదయ్యపాళెం, బి.ఎన్.కండ్రిగ రెండు మండలాలలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఫెయిల్ అయిన విద్యార్థులు ఇక్కడ పరీక్షలు రాయనున్నారు. పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్‌మెంట్ అధికారులు రవి, నారాయణమ్మ, మస్తానయ్య, వెంకటకష్ణ పర్యవేక్షణలో జరుగనున్నాయి. మొత్తం 294 మంది విద్యార్థులు రెండు కేంద్రాలలో సప్లిమెంటరీ పరీక్షలు రాయనున్నారు.

మురుగునీటి కాలువుల శుభ్రం

ప్రజాశక్తి -తిరుపతి అర్బన్: తిరుపతి రూరల్ పెరుమాలపల్లి పంచాయతీలోని గాంధీపురంలో మురుగునీటి కాలువను గురువారం అధికారులు శుభ్రం చేశారు. నెలల తరబడి నిలిచిపోయిన మురుగునీటిని శుభ్రం చేయాలని బుధవారం రాత్రి రోడ్డుపై గ్రామస్థులు బైఠాయించారు. దీంతో స్పందించిన అధికారులు గురువారం జేసీబీతో కాలువను శుభ్రం చేయించారు.

ఘనంగా అబ్దుల్ గఫూర్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి -గూడూరు: వైసీపీ తిరుపతి జిల్లా వక్ఫ్‌బోర్డు ఉపాధ్యక్షులు, గూడూరు షాదీ మందిర్ ఛైర్మన్ సయ్యద్ అబ్దుల్ గఫూర్ జన్మదిన వేడుకలు గురువారం గూడూరు పట్టణంలో ఘనంగా జరిగాయి. గఫూర్ మిత్రులు, ఆయన అభిమానులు కలిసి గూడూరులోని పోటుపాలెం సమీపంలో ఉన్న మదర్సాలోని పిల్లలకు స్వీట్లు, భోజనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కూరపాటి రవీంద్రబాబు మాట్లాడుతూ గఫూర్ ఎంతో కష్టపడి నేడు పార్టీలో ఉన్నత స్థాయికి చేరుకున్నారని.. ఆయన రాబోయే రోజుల్లో సామాజిక కార్యక్రమాలలో భాగస్వామ్యం కావాలని కోరారు. కార్యక్రమంలో గఫూర్ మిత్రుడు వల్లి భాయ్, సయ్యద్ మదర్, సయ్యద్ సైఫుల్ల, ఆబీద్, రెహ్మాన్, ముజాఫర్ తదితరులు పాల్గొన్నారు.

గూడూరు టౌన్ : వైసీపీ మైనార్టీ నేత, తిరుపతి జిల్లా వక్ఫ్ బోర్డ్ ఉపాధ్యక్షులు సయ్యద్ అబ్దుల్ గఫూర్ జన్మదిన వేడుకలు తాడేపల్లిలో గురువారం జరిగాయి. కార్యక్రమంలో ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి నల్లపురెడ్డి వినోద్‌రెడ్డి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్య క్రమంలో నాగరాజు, శశిధర్ రెడ్డి, వంశీరెడ్డి, విజయవాడ ఆర్ఆర్ గ్రాండ్ హోటల్ రాఘవరెడ్డి పాల్గొన్నారు.

నగర సుందరీకరణ పోటీలకు సిద్ధంకండి

ప్రజాశక్తి-తిరుపతి టౌన్: స్వచ్ఛ భారత్ మిషన్ ఆధ్వర్యంలో నగర సుందరీకరణ పోటీలను దేశవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని, ఇందులో అన్ని నగరాలు పోటీ చేయాలని కోరడంతో తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ పోటీలకు సిద్ధమవుతున్నట్లు తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత తెలిపారు. తిరుపతి మున్సిపల్ కార్యాలయంలో ఈ అంశంపై గురువారం సాయంత్రం విభాగ అధిపతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి కమిషనర్ హరిత మాట్లాడారు. జూలై 15 నుండి రిజిస్ట్రేషన్లు చేసుకునేందుకు గడువు నిర్ణయించారని, ఇందులో ముఖ్యంగా సిటీ సుందరీకరణలో భాగంగా వార్డు లెవెల్, సిటీ లెవెల్, స్టేట్ లెవెల్, నేషనల్ లెవెల్లో సుందరీకరణ ఎలా ఉందనే విషయంలో నాలుగు కేటగిరిల్లో పోటీలు ఉంటాయన్నారు. మన తిరుపతి సిటీ లెవెల్లో పోటీల్లో పాల్గొనేందుకు కావాల్సిన అన్ని అర్హతలు ఇప్పటికే ఉన్నాయని, ముఖ్యంగా గ్రీన్ స్పేస్, వాటర్ ఫ్రంట్ ఒక కేటగిరీగా ఉండగా, మరో కేటగిరీలో హెరిటేజ్, టూరిజం ఉండగా, ఇంకో కేటగిరీలో మార్కెట్, కమర్షియల్ ఏరియాలో ఉన్నాయన్నారు. ఇందులో అన్ని కేటగిరిలో తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ ఉందని తెలిపారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, ఎస్.ఈ మోహన్, ఎంఈలు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ హరికష్ణ, రెవెన్యూ అధికారి సేతుమాధవ్, డిఈలు విజయకుమార్ రెడ్డి, రవీంధ్రరెడ్డి, దేవిక, గోమతి, మహేష్, నరేంద్ర పాల్గొన్నారు.

అక్రమం.. ఇష్టారాజ్యం..!

- చిట్టమూరులో విచ్చలవిడిగా ఇసుక రవాణా
- ఊరూరా దళారుల రాజ్యం
- అనుమతులు లేకుండా తరలింపు
- కొనసాగుతున్న వ్యాపారుల మాఫియా
- జగనన్న కాలనీ ఇళ్ల పేరుతో మోసం
- ప్రభుత్వాదాయానికి గండి

ప్రజాశక్తి-వాకాడు:

అక్రమ వ్యాపారం.. ఇష్టారాజ్యంగా మారింది. అధికార పార్టీ నాయకుల దందా రోజురోజుకూ విచ్చలవిడిగా తయారవుతోంది. ఊరూరా దళారుల అధీనంలోనే ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతోంది. అనుమతులు లేని స్వర్ణముఖి కాలువల్లో విచ్చలవిడిగా ఇసుకను తరలిస్తూ ప్రభుత్వాదాయానికే గండి కొడుతున్నారు. జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాల పేరుతో అక్రమార్కుల వ్యాపారం 'మూడు పువ్వులు ఆరు కాయలు'గా కొనసాగిస్తూ లక్షల్లో తమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. అయినా పట్టించుకోవాల్సిన సెబ్, రెవెన్యూ, పోలీసు అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. కొత్తగుంట చుట్టుపక్కల ప్రాంతాల్లో కట్టడాలకు అవసరమయ్యే ఇసుకను కొత్తగుంట, చిట్టమూరుకు చెందిన కొందరు నాయకులు ఇసుక వ్యాపారం చేస్తూ ప్రభుత్వ నిధులకు గండి కొడుతున్నారు. వీరి అక్రమ వ్యాపారానికి అధికారుల సహకారం మెండుగా ఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు. చిట్టమూరు మండలంలోకి స్వర్ణముఖి నుంచి వస్తున్నరొయ్యల వాగు వంటి మూడు ప్రాంతాలలోని ఇసుకను చిట్టమూరు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో దళారులను ఏర్పాటు చేసుకుని ఇసుకను తరలిస్తున్నారు. ట్రాక్టరుకు అధికంగా డిమాండు చేస్తూ నగదు వసూలు చేస్తున్నారు. కొందరు అధికారుల నుంచి అనుమతులు తీసుకొన్నా.. ఇతర ప్రాంతాలకు దర్జాగా ఇసుకను తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని.. అధికారుల పర్యవేక్షణ కరవైందని ప్రజలు వాపోతున్నారు.

అధికార పార్టీ అండదండలు

జగనన్న కాలనీల్లో నిర్మాణాల పేరుతో అక్రమంగా వ్యాపారాలు చేస్తున్నా.. వీరికి అధికార పార్టీ అండదండలు ఉంటున్నాయి. అధికారులు ఎవరైన అక్రమ రవాణాలను అడ్డుకుంటే వారికి వెంటనే ఒత్తిళ్లు వస్తున్నాయని ఆరోపణలు ఉన్నాయి. ఎక్కడ బడితే అక్కడ ఇసుకను తీసేస్తుండటంతో రైతులు సైతం ఆందోళనకు గురవుతున్నారు. తమ పొలాలకు సాగునీరు అందకపోవడమే కాకుండా కోతకు గురయ్యే పరిస్థితి నెలకొననుందని వాపోతున్నారు. అలాగే పగలూ రాత్రి అన్న తేడా లేకుండా రవాణాలు చేపడుతున్నారని.. ఇకనైనా అధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణాపై చర్యలు తీసుకోవాలని చిట్టమూరు మండల ప్రజలు కోరుతున్నారు.

అనుమతులు లేకుంటే కేసులు

చిట్టమూరు మండలంలో ఎక్కడైనా అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తే వాహనాలను సీజ్ చేసి కేసులు నమోదు చేస్తాం. అనుమతులు తీసుకున్న చోటకే ఇసుకను తరలించాలి. అనుమతులు ఒకచోటకు.. డంపింగ్ మరోచోట జరిగితే చర్యలు తీసుకుంటాం. గురువారం ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నా.. ఎంపీడీవో పర్మిషన్ ఉండటంతో వదిలిపెట్టాం. ఇసుకతోపాటు ఇతర అక్రమ రవాణాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం.

- లక్ష్మీ, ఎస్సై, చిట్టమూరు

భూ సమస్యకు పరిష్కారం

ప్రజాశక్తి-బాలాయపల్లి: మండలంలోని గొట్టికాడు గ్రామంలో వివాదాస్పదంగా ఉన్న భూమిని కె.వి.పి.ఎస్ చొరవతో రెవెన్యూ అధికారులు గురువారం పరిశీలించి భూమికి హద్దులు చూపించి సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్ఐ పూర్ణ మాట్లాడుతూ గొట్టికాడు గ్రామానికి చెందిన దళితులు కందాటి జయమ్మ, కందాటి బెంజిమెన్‌ల భూమి ని అదే గ్రామానికి చెందిన భూస్వాములు పుచ్చలపల్లి హరి, శ్రీనివాసులురెడ్డి అక్రమంగా ఆక్రమించిన విషయం తెలిసిందే. దీనిపై బాధితులు కేవీపీఎస్ ఆధ్వర్యంలో రెవెన్యూ కార్యాలయం చుట్టూ పలుమార్లు తిరిగి అధికారులకు మొర పెట్టుకున్నారు. దీనిపై స్పందించిన అధికారులు భూమిని పరిశీలించి ఆక్రమిత భూమి కి హద్దులు చూపించి సమస్యను పరిష్కరించారు. కార్యక్రమంలో వీఆర్‌వో పెంచలయ్య, సర్వేయర్ పెంచలరాజు తదితరులు పాల్గొన్నారు.

యువనేస్తం సేవలు విస్తృతం కావాలి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: యువనేస్తం చారిటబుల్ ట్రస్ట్ సేవలు మరింత విస్తృతం కావాలని స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం ఆకాంక్షించారు. ఏర్పేడు మండల కేంద్రంలో గురువారం యువ నేస్తం చారిటబుల్ ట్రస్ట్ నూతన కార్యాలయాన్ని వీరువురు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ట్రస్టు సేవలను అభినందించి కొనియాడారు. ట్రస్ట్ నిర్వాహకుడు మునిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నీలం సంజీవరెడ్డి సేవలు అమోఘం



ప్రజాశక్తి-క్యాంపస్: శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం స్థాపనలో టంగుటూరి ప్రకాశం పంతులుతోపాటు వర్సిటీ అభివద్ధిలో అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి పాత్ర మహోన్నతమైందని ఎస్వీయూ విసి ఆచార్య కే రాజారెడ్డి పేర్కొన్నారు. గురువారం నీలం సంజీవరెడ్డి వర్ధంతి సందర్భంగా శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని నీలం సంజీవరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్సిటీ స్థాపనలోనూ అభివద్ధి ఆయన పాత్ర కీలకమైందన్నారు. రాయలసీమ వెనుకబడిన రాయలసీమ ప్రాంత విద్యార్థుల ఉన్నత విద్యాభివద్ధి కోసం ఈ విశ్వవిద్యాలయాన్ని ఆయన స్థాపనలో కీలకపాత్ర వహించారన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఓఎండి హుస్సేన్, సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ లు ఆచార్య తులసి రామకృష్ణారెడ్డి, ఆచార్య పద్మావతమ్మ, ఇతర అధికారులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

వాలంటీర్ల సేవలు ఆదర్శనీయం

ప్రజాశక్తి-బాలాయపల్లి: వాలంటీర్ల సేవలు వెలకట్టలేనివని.. రాష్ట్ర కమిటీ బోర్డు ఛైర్మన్, తిరుపతి జిల్లా వైసీపీ అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వాలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని ఎంపీపీ గూడురు భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల కంటే వాలంటీర్ల సేవలు మరువలేనివని హర్షం వ్యక్తం చేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సేవలే లక్ష్యంగా పనిచేయడం ఆనందంగా ఉందన్నారు. వాలంటీర్ల వ్యవస్థ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేయడం జరుగుతోందన్నారు. త్వరలోనే వాలంటీర్ల గౌరవ వేతనం పెంచడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో వైసీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు నెమళ్లపూడి సురేష్‌కుమార్‌రెడ్డి, జయంపు సహకార సంఘం అధ్యక్షుడు వెందోటి కార్తీక్ రెడ్డి, బైరవరం సహకార సంఘం అధ్యక్షులు వెంకటరమణారెడ్డి, బాలాయపల్లి సహకార సంఘ అధ్యక్షుడు కరణం రమేష్ నాయుడు, వెంకటగిరి మార్కెట్ కమిటీ ఛైర్మన్ సింగంశెట్టి భాస్కరరావు, మండల వ్యవసాయ కమిటీ ఛైర్మన్ మల్లిమాల గోపి కష్ణారెడ్డి, ఎంపీడీవో రవీంద్రబాబు, మండలస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

భక్తుల భద్రతకు వాహనాల ఫిట్ నెస్ తనిఖీ

ప్రజాశక్తి-తిరుపతి టౌన్:

తిరుమల ఘాట్ రోడ్డులో ఇటీవల తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్న నేప థ్యంలో అలిపిరి చెక్‌పోస్ట్ వద్ద వాహనాల ఫిట్నెస్‌ను తనిఖీ చేసి కొండకు అను మతిం చాలని టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి అధికారులను ఆదేశించారు. అలిపిరి చెక్ పోస్టుతోపాటు శ్రీ పద్మావతి చిన్నపిల్లల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి భవనాల నిర్మాణాలు, శ్రీనివాస సేతు నిర్మాణ పనులను గురువారం సాయంత్రం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వైవి సుబ్బారెడ్డి మీడియాతో మాట్లాడారు. భక్తుల భద్రత దష్ట్యా టీటీడీ అనేక చర్యలు తీసుకుందని చెప్పారు. తిరుమల కు వచ్చే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయడానికి అధునాతన యంత్ర పరికరాలు ఏర్పాటుచేసే అంశంపై నివేదిక అందించాలని సీవీఎస్వో ను ఆదేశించామన్నారు. అలిపిరి చెక్ పోస్టు లో వాహనాల తనిఖీ లో ఆలస్యం జరిగి భక్తులు అసహనానికి గురి కాకుండా ఉండడం కోసం వాహనాల తనిఖీ క్యూ లైన్ల సంఖ్యను పెంచనున్నట్లు ఆయన చెప్పారు. చెక్ పోస్టు లో విజిలెన్స్ సిబ్బంది బాగా తనిఖీలు చేస్తున్నారని, తిరుమలకు వాటర్ బాటిల్లు తీసుకుని వెళ్లకుండా మరింత పటిష్టంగా తనిఖీలు చేయాలని సూచించారు. చిన్న పిల్లల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి భవనాల నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. ఏడాది చివర్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా ఆస్పత్రి ప్రారంభిస్తామని చెప్పారు. శ్రీనివాస సేతు నిర్మాణానికి టీటీడీ 65 శాతం నిధులు అందిస్తోందన్నారు. జూన్ చివరి నాటికి పనులు పూర్తి చేసి జులై లో ప్రజలకు అందు బాటులోకి తెస్తామని ఆయన తెలిపారు. టీటీడీ జేఈవో వీరబ్రహ్మం, సివి ఎస్వో హరికిషోర్, మున్సిపల్ కమిషనర్ హరిత, టీటీడీ చీఫ్ ఇంజినీర్ నాగేశ్వరరావు, మున్సిపల్ కార్పొరేషన్ ఎస్ఈ మోహన్, టీటీడీ ఐటి జీఎం సందీప్, ఆఫ్కాన్ సంస్థ మేనేజర్ రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాస సేతు నిర్మాణ పనులు 92 శాతం పూర్తి

ప్రజాశక్తి - తిరుపతి అర్బన్:

శ్రీనివాస సేతు నిర్మాణ పనులు 92 శాతం పూర్తయ్యాయని, జూన్ 30వ తేదీకి మిగిలిన 8 శాతం పనులు పూర్తి చేసి జూలై నుండి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని టిటిడి ఈవో ఏవి ధర్మారెడ్డి అధికారులను ఆదేశించారు. తిరుపతి టిటిడి పరిపాల భవనంలో ఈవో ఛాంబర్ లో టిటిడి, మున్సిపల్ అధికారులతో కలిసి ఈవో శ్రీనివాస సేతు నిర్మాణ పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మా ట్లాడుతూ మీడియన్స్, మొక్కల పెంపకం, డ్రైనేజి, వీధుల ఆధునీ కరణ, అవసరమయిన చోట్ల పెయింటింగ్, లైటింగ్ తదితర పను లను ఈ నెల 30వ తేదీలోపు పూర్తి చేయా లన్నారు. రామానుజ సర్కిల్ నుండి సుబ్బలక్ష్మి సర్కిల్ వరకు పెండింగ్ లో ఉన్న నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసేందుకు ఇతర ప్రాంతాలలో తయారీలో ఉన్న బేరింగ్ లు, వాషర్లను వేగవంతంగా తెప్పించాలన్నారు. తిరుచానూరు మార్కెట్ యార్డ్ నుండి రామానుజ సర్కిల్ వరకు, శ్రీనివాసం నుండి కపిల తీర్థం, మంగళం రోడ్డు వరకు పూర్తయిన రోడ్లను మున్సిపల్ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఈవోకు వివరించారు. ఈ సమావేశంలో జెఈఓ వీరబ్రహ్మం, మున్సిపల్ కమిషనర్ శ్రీమతి హరిత, సిసిఈ నాగేశ్వరరావు, మున్సిపల్ ఎస్ఇ మోహన్, స్మార్ట్ సిటీ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

టీటీడీ ట్రస్టులకు రూ.7.64 లక్షలు విరాళం

ప్రజాశక్తి - తిరుమల

రష్యాకు చెందిన అచ్యుత మాధవ దాసు అనే భక్తుడు టీటీడీ ఆధ్వర్యంలో నడుస్తున్న వివిధ ట్రస్టులకు గురువారం రూ.7 లక్షల 64 వేలు విరాళంగా అందించారు. దాత తరపున ఆయన స్నేహితుడు కష్ణ కన్నయ్య దాస్ టీటీడీ పరిపాలన భవనంలో ఈవో శ్రీ ఎవి ధర్మారెడ్డికి విరాళం డీడీలను అందజేశారు. ఇందులో ఎస్వీబీసీ ట్రస్ట్‌కు రూ 1 లక్ష 64 వేలు, ఎస్వీ అన్నప్రసాదం, గోసంరక్షణ, ప్రాణదాన, విద్యా దాన, వేద పారాయణ ట్రస్టు, శ్రీ బాలాజీ ఆరోగ్య వరప్రసాదిని స్కీంలకు రూ.లక్ష చొప్పున విరాళం అందించారు.

అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి రూరల్: అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని.. ఇంకనూ ఎవరికైనా అందకుంటే వెంటనే సచివాలయాల్లో సంప్రదించాలని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని రాచగున్నేరి పంచాయతీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రతి గడపకు వెళ్లి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతిఒక్కరికీ అందుతున్నాయా.. లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సమస్య ఉన్నా తెలియజేయాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని 30 సంవత్సరాలుగా పాలించిన తెలుగుదేశం పార్టీ నాయకులు అభివద్ధి అనే మాటను మరిచి వారి జోబులు నింపుకునే పనిలో నిమగ్నమయ్యారని అన్నారు. జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు సంవత్సరాలలోనే శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఉన్న గ్రామాలు, పట్టణాలు అనే బేధం లేకుండా అభివద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో రాచగున్నేరి సర్పంచ్ రామచంద్రయ్య, చల్లపాలెం గ్రామ సచివాలయ డి.డి.ఓ యూసుఫ్ ఖాన్, ఎంఈవో భువనేశ్వరి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ చందన, వైయస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

BEFORE THE PERMANENT LOK ADALATH FOR UTILITY SERVICES : KADAPA
PLAC.no. 1 of 2023

Between:
Smt. Bandaru Radhika, Wife of Ungarala Gowri Sankar, aged about 37 years, Hindu, House Hold, resident of 401, Silpa Sadan Apartment, Maruthi Nagar, Kadapa City and District.
...Petitioner
And
2. Bandaru Tandava Krishna, Son of Bandaru Venkata Ramaiah, aged about 64 years, Hindu, retired employee.
3. Bandaru Hari Gopala Swamy, Son of Bandaru Tandava Krishna, aged about 33 years, Hindu, Business.
Nos. 2 & 3 are residents of D.No 11/147-3, Muthu Nagar, Tiruchanur Road, Tirupati.
...Respondents no.2&3

I.A no. 121 of 2023 in PLAC no. 1 of 2023 NOTICE TO RESPONDENT NO. 2 & 3

Kindly, take the notice that the petitioner has filed the above case before the Hon'ble Permanent Lokadalath, Kadapa, against 1st respondent i.e., State Bank of India, represented by its Branch Manager, Bazar Branch, Kadapa City and District, to return the Gold ornamnets that belongs to the petitioner which is with-held by the bank. The 1st respondent said that the presence of the other Legal heirs is required for the purpose of release of the subject gold ornaments. The case stands posted for your appearance either personally or through an advocate at 10.30 AM. on 13-06- 2023 before the said court, and if you fail to appear, the matter will be decided Ex-Parte.

//By Order of the Court//
M.SURESH KUMAR, M.A.B.L.,
Advocate,
Kadapa.
Cell: 9440673990.